@netifocusnews @focustv
www.netifocusnews.com
http://epaper.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | హైదరాబాద్ | శనివారం 06, జులై 2024 | పేజీలు: 04



## హైదరాబాద్‌లో 'రియల్' పరుగులు

- గత ఆరు నెలల్లో గణనీయమైన పురోగతి
- సిఎం రేవంత్ రెడ్డి ట్వీట్

➤ వివరాలు 02లో..



## తెలంగాణలో మళ్లీ రైతుల ఆత్మహత్యలు

- ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

➤ వివరాలు 02లో..



## ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ విస్తరణ

- రాక్స్ ఐటీ పార్కు ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు..

➤ వివరాలు 02లో..

# పేదోడి ఇల్లు కూల్చివేత



### దంపతులపై దాడికి పాల్పడ్డ కౌన్సిలర్ భర్త రాఘవులు.. దొంగ రిజిస్ట్రేషన్ చేసి మాపై దాడి: బాధితుల ఆవేదన

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, జూలై 5:

**పట్టణంలోని ఏడో వార్డు** కౌన్సిలర్ భర్త రాఘవులు అహంకారంతో ఏది చేసినా నాదే రైట్ అన్న విధంగా పేదోడి కుటీర ఇల్లు కూల్చివేయడంతో పాటు భార్యాభర్తలపై దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. బాధి తుడు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో ఎన్నో ఏళ్లుగా తన ఇంటి స్థలంలో చిన్న పాటి కుటీర గుడిసె నిర్మాణం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నానని మిగతా 2లో..







# చట్టం ఎవరికీ.. చుట్టం కాదు

- పులుల సంతానోత్పత్తి సందర్భంగా నల్లమల్లలు సఫారీలు బంద్
- అదే సఫారీలలో మంత్రులు, ఎమ్మెల్యేలు తిరుగోచ్చా..?

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) జులై 5:

**అమ్రాబాద్ టైగర్ రిజర్వ్** ఫారెస్ట్‌లో ఈనెల 1నుండి అక్టోబర్ 1వ. తేదీ వరకు జంగల్ సఫారీ టూర్ బందుకు అటవీశాఖ ప్రకటించడం జరిగింది. ఈ మూడు నెలల వ్యవధిలో పులుల సంతానోత్పత్తి ఉండడం వల్ల పూర్తిగా అటవీలోకి సఫారీ బంధు తో పాటు ప్రవేశం లేకుండా ఎవరిని అడవి మార్గంలోకి పంపించడం జరగదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ మూడు నెలల వ్యవధిలో అటవీ మార్గంలోకి ఎవరు వెళ్లిన అటవీ హక్కుల చట్టం ప్రకారం వారు శిక్షహరువులని అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. చట్టం ఎవరికి చుట్టం కాదు కదా.. మరి శుక్రవారం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు నల్లమల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో విస్తృత పర్యటన నిర్వహించడం జరిగింది. వారికి అటవీ శాఖ చట్టాలు వర్తించవా... మిగతా 2లో..

# రక్తదానం ప్రాణదానంతో సమానం



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్) -జులై 5:

సంగారెడ్డి సాహితీ హాస్పిటల్‌లో రక్త దానము చేయడము ప్రాణదానంతో సమానమని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠము వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి అన్నారు. సాహితీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాము జన్మదినము సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో రక్తదాన శిబిరాన్ని శక్రవారం. ఆయన మాట్లాడుతూ జన్మదినము రోజున రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని. డిసిసి అధ్యక్షురాలు నిర్మలారెడ్డి మాట్లాడుతూ రాము ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. 120 మంది రక్తదానము చేశారు పేద ప్రజలం మిగతా 2లో..





## ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోండి

- బడ్జెట్‌లో కేటాయింపులు పెంచండి
- రాష్ట్ర పునర్మిర్మాణానికి తోడ్పాటు అందించండి
- విభజన సమస్యలపైనా దృష్టి సారించండి
- ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులకు సీఎం చంద్రబాబు వినతి

➤ వివరాలు 02లో..

# నగరంలో ఇక బోనాల సందడి

- ఆదివారం గోల్కొండ బోనాలతో షురూ..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూలై 5:

ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు భాగ్యనగరంలో బోనాల సందడి మొదలవుతుంది. అమ్మ బైలెల్లినాదే అంటూ అమ్మవారికి భక్తులు చీర, సారెలు, నైవేద్యాలతో బోనాలు సమర్పిస్తుంటారు. ప్రతీ ఏడాది లాగే ఈసారి హైదరాబాద్ లో బోనాల జాతరకు సర్వం సిద్ధమైంది. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో బోనాల జాతర షురూ అవుతుంది. ఈనెల 7నుంచి గోల్కొండ ఖిల్లా నుంచి జాతర ప్రారంభం కానుంది. ఇప్పటికే బోనాల పండుగ కోసం పెద్ద ఎత్తున సర్కార్ ఏర్పాట్లు చేసింది. గోల్కొండ నుండే రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండుగ మొదలవుతుంది. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. రేపు ఒక్కరోజే సమయం ఉండడంతో ఇప్పటికే మిగతా 2లో..





## ఫార్మా రాజధానిగా హైదరాబాద్

- వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల మేర ఎగుమతులు
- హైటెక్స్‌లో ఐపీసీ ఎక్స్‌పో-24 ప్రారంభోత్సవంలో మంత్రులు భట్టి, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి

2

## ఎమ్మెల్సీ కవితకు మళ్లీ నిరాశ

- ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో జులై 18వరకు జుడీషియల్ కస్టడీ పొడిగింపు

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-జూలై5:

ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి నిరాశ ఎదురైంది. ఆమె జుడీషియల్ కస్టడీని మిగతా 2లో..



## చట్టాలు ఎవరికి చుట్టం కాదు

(మొదటి పేజీ తరువాయి..)

అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. శుక్రవారం అటవీ శాఖ జంగల్ సఫారీలలో అలహాబాద్, యు పాయింట్ దగ్గరికి మంత్రులకు, ఎమ్మెల్యేలకు పర్మిషన్ ఎలా ఇచ్చారంటూ... నియోజకవర్గం, మండల ప్రజలు అంటున్నారు. అటవీ మార్గంలోకి వెళ్లడానికి ఒక్కొక్కరికి ఒక చట్టాలు ఉంటాయని అంటూ పరుగులు ప్రశ్నిస్తున్నారు.



## పేదోడి ఇల్లు కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. కౌన్సిలర్ భర్త రాఘవులు అహంకారంతో రాఘవులు జెసిపి యంత్రంతో ఉన్న గుడిసెను కూల్చి వేయడం జరిగిందని బాధితులు రోదిస్తూ తెలిపారు. అదేవిధంగా నా భార్యను నన్ను దాడికి పాల్పడ్డాడని ఆరోపించాడు. ఇంట్లో ఉన్న సామాను పూర్తిగా జెసిపి సహాయంతో తొలగించి వేయడం జరిగిందని తెలిపారు. కౌన్సిలర్ భర్త అహంకారంతో దొంగతనంగా తన పేరు పట్టా చేసుకొని బెదిరింపులకు పాల్పడడంతో పాటు దాడి చేయడం జరిగిందని ఆరోపించాడు. ఇట్టి విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, నాకు న్యాయం చేయాలని ఫిర్యాదులు పేర్కొన్నాడు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం

(మొదటి పేజీ తరువాయి..)

దరికీ అతి తక్కువ ఖర్చుతో మంచి వైద్యాన్ని అందించాలని సంకల్పంతో సాహితీ హాస్పిటల్ నిర్మించామని మేనేజింగ్ డైరెక్టర్ రాము సాహితి మాట్లాడుతూ తన యొక్క మానవత్వాన్ని చాటుకున్నారు.

## నగరంలో ఇక బోనాల సందడి

(మొదటి పేజీ తరువాయి..)

అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని శాఖల సమీక్షతో భారీ ఏర్పాట్లు జరిగాయి. గోల్కొండ తర్వాత సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ మహాకాళి బోనాలను నిర్వహించడం జరుగుతుంది. ఆషాఢ మాసం చివరి రోజున తిరిగి గోల్కొండ కోటలో చివరి బోనంతో పూజలు చేసి ఉత్సవాలను ముగింపు పలుకుతారు.

## 'రియల్' పరుగులు..

**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–జూలై5:**

హైదరాబాద్‌లో గత ఆరు నెలల్లో రియల్ ఎస్టేట్ రంగం అసా ధారణ వృద్ధి సాధించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సిటీలో అంతర్జాతీయ, దేశీయ కంపెనీల ఆఫీస్ స్పేస్ లీజింగ్ లోనూ 40శాతం వృద్ధి నమోదైందని ట్వీట్ చేశారు. ప్రభుత్వం నిశ్శబ్దంగా సమర్థవంతంగా పనిచేస్తే.. ఇలాంటి మంచి ఫలితాలు వస్తాయన్నారు. తాము కొన్నేళ్లలో హైదరాబాద్‌ను పునర్నిర్మాణం చేసి..ప్రతి ఒక్క రికీ అవకాశాలు సృష్టిస్తామన్నారు. ఇదిలా ఉంటే.. ఈ ఏడాది మొ దటి ఆరు నెలల్లో సుమారు 50 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను డెవలపర్లు లీజుకు ఇచ్చారని కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ రిపోర్ట్ తెలిపింది. దీని ప్రకారం.. కిందటేడాది మొదటి ఆరు నెలల్లో గ్రాస్ లీజింగ్ వాల్యూమ్ (జీఎల్‌వీ) 36 లక్షల చదరపు అడుగులు ఉంది. ఇది 40శాతం గ్రోత్‌కు సమానం. మిడ్ సైజ్ ఆఫీస్‌లకు గిరాకీ బాగుంది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో లీజుకిచ్చిన ఆఫీ సుల్లో మిడ్ సైజ్ ఆఫీసుల వాటా 48శాతంగా ఉంది. కిందటే డాది మొదటి ఆరు నెలల్లో ఈ నెంబర్ 26శాతంగా రికార్డయ్యింది. ఆఫీస్ స్పేస్‌ను ఎక్కువగా లీజుకు తీసుకున్న కంపెనీల్లో ఐటీ–, బీపీఎం కంపెనీలు ముందున్నాయి. ఆ తర్వాత ఫైనాన్షియల్ కంపె నీల వాటా ఎక్కువగా ఉంది. కంపెనీలు ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో లీజుకు తీసుకున్న ఆఫీసుల్లో 80 శాతం మాదాపూర్ ఏరి యాలో ఉన్నాయి. హైటెక్ సిటీలో తక్కువ ఆఫీసులు అందుబాటులో ఉండడంతో రానున్న రెండుమూడేళ్లలో గచ్చిబౌలి ఏరియాలో డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఈ ఏడాది ఏప్రిల్?జూన్ మధ్య సిటీలో 27లక్షల చ.అ. ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వచ్చింది.

## ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ విస్తరణ

**హనుమకొండ, (నేటి ఫోకస్ న్యూస్)–జూలై5:**

రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ విస్తరించాలన్నదే తమ సంకల్పమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హను మకొండలో రాక్స్ ఐటీ పార్కును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.ఐటీ పరిశ్రమకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయా లు కల్పిస్తున్నామని తెలిపారు. విదేశాల్లోని తెలంగాణ వాసులు రాష్ట్రానికి వచ్చి ఐటీ కార్యాలయాలు స్థాపించాలని కోరారు. 'ఎన్నారై లకు ఇక్కడ అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తాం. మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం. పారిశ్రామి కంగా హనుమకొండ, వరంగల్ అభివృద్ధి చెందుతాయి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తాం. ప్రైవేటు పరిశ్రమలతో యువతకు ఉపాధి కల్పిస్తాం' అని తెలిపారు.

## తెలంగాణలో మళ్లీ రైతుల ఆత్మహత్యలు

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–జూలై4:**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలు నిత్యకృత్యం అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేకపోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఈ మేరకు హరీశ్‌రావు ట్వీట్ చేశారు. ఖమ్మం జిల్లాలో మొన్న ఒక రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయాడు. తన సమస్యకు పరిష్కారం చూపడం లేదనే ఆవేదనతో నిన్నసీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే మరో రైతు ఆత్మహత్యాయ త్నానికి పాల్పడ్డారు. ఈ రెండు ఘటనలు మరువకముందే నేడు ఖమ్మం జిల్లాలోని కారేపల్లి మండలం ఆలియా తండాలో మరో రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు వదిలేందుకు సిద్ధమయ్యారు.

# ఫార్మా రాజధానిగా హైదరాబాద్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, జూలై 5:**

"హైదరాబాద్ అంటే బిర్యానీకి మాత్రమే కాదు.. బయో ఫార్మా పరిశ్రమకూ ప్రసిద్ధి చెందింది. బిర్యానీలో మసాలాలు ఎంత కీలకమో.. బయో ఫార్మా రంగంలో కొత్త ఆవిష్కరణలు అంతే కీలకం. పరిశ్రమలకు అనుకూలమైన రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందితే.. ఫార్మా రాజధానిగా హైదరాబాద్ ఖ్యాతి పొందింది. ఆరోగ్య సంరక్షణ రంగానికి ఫార్మాసిస్టలే వెన్నెముక. వారి నైపుణ్యంతో అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం అందిస్తున్నారు. భారతీయ ఫార్మా పరిశ్రమ అంతర్జాతీయంగా గుర్తింపు పొందడంలో వారి సహకారం మరువలేనిది" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ ప్రాంగణంలో శుక్రవారం ప్రారంభమైన 73వ ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ ఎక్స్‌పో (ఐపీసీ ఎక్స్‌పో–2024)కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'రోల్ ఆఫ్ ఇండియన్ ఫార్మా ఫర్ గ్లోబల్ వెల్‌బీయింగ్' నేపథ్యంతో 3 రోజుల పాటు సదస్సు జరగనుండగా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఫార్మా శాస్త్రవేత్తలు, ఫార్మసిస్టులు, విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ హైదరాబాద్‌లో అత్యంత నాణ్యమైన జనరిక్ ఔషధాలు తయారవుతున్నాయని గుర్తు చేశారు. ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడానికి ఫార్మా పరిశ్రమ అందిస్తున్న తోడ్పాటు ప్రశంసనీయమన్నారు. ఇక్కడి శాస్త్రవేత్తలు, ఫార్మాసిస్టులు అవిశ్రాంతంగా కృషి చేయడం వల్లనే ఎన్నో వ్యాధులను దీటుగా ఎదుర్కోగలిగామన్నారు. దేశీయ అవసరాలతోపాటు అంతర్జాతీయ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తులను తీసుకురావడం అభినందనీయమన్నారు. దేశంలోని ఫార్మా ఎగుమతుల్లో 35% తెలంగాణ నుంచి ఉంటున్నాయన్నారు. వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయల ఎగుమతులు ఇక్కడ నుంచి జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందికి అవసరమైన ఔషధాలను ఇక్కడి పరిశ్రమలు తయారు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఫార్మా రంగానికి ఎల్లప్పుడూ ప్రభుత్వ తోడ్పాటు ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణలో 9 నుంచి 10 ఫార్మా జోన్లు ఏర్పాటు చేయడం ద్వారా మరింత మందికి ఉపాధి కల్పించనున్నామన్నారు. ఫార్మా పరిశ్రమకు అవసరమైన సదుపాయాలూ వీటిలో ఉంటాయన్నారు. ఫార్మా రంగంలో ఏఐ వినియోగంతో అద్భుతాలు సాధించే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్‌లో ఏఐ సిటీ కోసం 200 ఎకరాలు కేటాయించామన్నారు. త్వరలోనే స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు కానుందని, ఐఎస్‌బీ తరహాలో దీనిని నిర్వహించనున్నారన్నారు. అంతర్జాతీయ లైఫ్‌సైన్సెస్ రంగంలో ఎదిగేందుకు వీలుగా యువ తరాన్ని తీర్చిదిద్దుతామన్నారు. ఫార్మా యూనివర్శిటీ ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళిక కొనసాగుతుందని, త్వరలోనే కార్యరూపం దాల్చుతుందన్నారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఐటీ రంగానికి పునాది వేసింది కాంగ్రెస్సేనని పేర్కొన్నారు. ఓఆర్‌ఆర్‌కు సమాంతరంగా 30వేల కోట్లతో ఆర్‌ఆర్‌ఆర్ ప్రారంభించబోతున్నామన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ఇది మరింత దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిందిగా ఫార్మా పరిశ్రమను కోరుతున్నామన్నారు. ఐపీసీఏ అధ్యక్షుడు పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సవాళ్లకు వినూత్న పరిష్కారాలను ఎక్స్‌పో అందిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో శాస్త్రీయ ఆవిష్కరణలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలు కార్యక్రమాలను చేపడుతున్నాయన్నారు. వచ్చే ఐదేళ్లలో ఈ రంగంలో 12% వృద్ధి నమోదవుతుందని తెలిపారు. ఐపీసీఏ జనరల్ సెక్రటరీ టీవీ నారాయణ మాట్లాడుతూ కొవిడ్ సమయంలో 12లక్షల మందిపైగా ఫార్మసిస్టులు రాత్రి, పగలు పని చేశారని గుర్తు చేశారు. ఫార్మసీ రంగంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫార్మా వర్శిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. అనంతరం ఫార్మా రంగానికి తోడ్పాటు అందించిన వారికి అవార్డులు అందజేశారు. ఫార్మా రంగంలో ఉద్యోగావకాశాలు కల్పిస్తూ ఏర్పాటు చేసిన ప్లేస్‌మెంట్ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది.



# ఏపీని ఆదుకోండి..

**న్యూఢిల్లీ, (నేటి ఫోకస్ న్యూస్)–జూలై5:**

కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సాయం కోరడంతో పాటు మౌలిక వసతుల కల్పన, అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని సిఎం చంద్రబాబు ప్రధాని మోడీని, మంత్రులను కోరారు. అనంతపురం–అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు, కీలక రహదారుల మరమ్మతులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్లు, జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేశారు. ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. ఈనెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ రాష్ట్ర అవసరాలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా, రాష్ట్ర పునర్‌నిర్మాణానికి అవసరమైన సహకారంపై చర్చించారు. గత ప్రభుత్వం విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. ప్రధానితో సమావేశానికి ముందు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసిన సీఎం.. ఆ తర్వాత మరికొందరు మంత్రులను కలిసి వినతులు సమర్పించారు. కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్‌రెడ్డితో పాటు పలువురు ఎంపీలు చంద్రబాబు వెంట ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సుమారు అర గంట పాటు సమావేశం జరిగింది. ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలుస్తోంది. పోలవరం,అమరావతి నిర్మాణానికి కేంద్ర నుంచి ఆర్థిక సాయాన్ని అందించాలని బాబు కోరినట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆయనకు వివరించారు. విభజన హామీల అమలుతో పాటు పోలవరం నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ప్రాజెక్టుల మంజూరుపై చర్చించారు. అలాగే, కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, పారిశ్రామిక రంగాలకు రాయితీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. దాదాపు అరగంట పాటు సాగిన సమావేశంలో చంద్రబాబు డిమాండ్లపై ప్రధాని సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. అంతకు ముందు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో భేటీ అయిన చంద్రబాబు.. వివిధ అంశాలపై మాట్లాడారు. మధ్యాహ్నం కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశం అయ్యారు. సాయంత్రం కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పురీతో భేటీ అవుతారు. ఇదిలావుంటే సీఎం చంద్రబాబు శుక్రవారం ఉదయం 9 గంటలకు నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం, ఉదయం 10 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉదయం 10:45 గంటలకు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, మధ్యాహ్నం 12:30 గంటలకు కేంద్ర మంత్రి అథవాలేతో భేటీ అవుతారు. అనంతరం పలువురు పారిశ్రామికవేత్తలతో పాటు జపాన్ రాయబారితో సీఎం భేటీ అవుతారు. సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకుంటారు. అటు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం ఢిల్లీలో పర్యటిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఆయనతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర కేంద్ర మంత్రులను సైతం కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు సహా విభజన హామీల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేయనున్నారు. ఈ నెల 6న ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ సందర్భంగా విభజన హామీలు, పెండింగ్ అంశాలు చర్చించనున్న క్రమంలో ఈ అంశాన్ని కూడా ప్రధాని దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి వచ్చిన చంద్రబాబు.. శుక్రవారం కూడా పలువురు కేంద్ర పెద్దలను కలిసి ఏపీకి చెందిన అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఏపీ పునర్ నిర్మాణం, కేంద్రం మద్దతు సహకారం ఎజెండాగా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన సాగుతోంది.ఇదిలావుంటే విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డుకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అనుమతి ఇచ్చినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలువురు కేంద్రమంత్రులను కలుస్తున్నారు. అందులో భాగంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యినట్లు ఎంపీ తెలిపారు. చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో రాజధాని అవుటర్ రింగ్ రోడ్డు సహా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నిడమానూరు వరకు ఫ్లై ఓవర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి పచ్చజెండా ఊపినట్లు ఎంపీ చెప్పారు. వీటన్నింటిపై త్వరలోనే ఆదేశాలు రానున్నట్లు కేశినేని శివనాథ్ చెప్పుకొచ్చారు.

## ప్రభుత్వ ఆస్పత్రి కాంట్రాక్టు ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**– బుర్ర ఉపేంద్ర సాహు బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, ఖమ్మం బ్యూరో జులై 05:**

ఖమ్మం జిల్లా కేంద్ర ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డ్స్, పేషంట్ కేర్ టేకర్స్, సూపర్వైజర్లు నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదని, విధులను బహిష్కరించి ఆసుపత్రి ప్రాంగణంలో చేస్తున్న దీక్ష శిబిరానికి సంఘీభావంగా బహుజన సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ హాజరైంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహూ, జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న 259 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి నాలుగు నెలల వేతనం 1,61,00,000/– కోటి అరవై లక్షల రూపాయలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో గత నాలుగు నెలల నుండి వేతనాలు అందక వారు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాంట్రాక్ట్ ఉద్యోగుల పట్ల సవతి ప్రేమ చూపుతుందన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిత్యం జిల్లా ఆసుపత్రిలో రోగులకు సేవలందిస్తున్నటువంటి కాంటాక్ట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. మాది ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అధికారిక ముద్రలు మార్చుకోవడానికి, తెలంగాణ బోర్డులు మార్చుకోవడానికి 2500 కోట్లు ఖర్చు పెట్టగలరు కానీ కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా అని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో అత్యధిక శాతం ఎస్సీ ఎస్టీ, బీ.సీ. సామాజిక వర్గాలే ఉన్నాయని, ఆర్థికంగా అనేక రకాలుగా వారు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెంటనే వేతనాలు చెల్లించాలని అన్నారు. వేతనాలు చెల్లించని పక్షంలో కాంట్రాక్టు ఉద్యోగుల పక్షాన ఎంతటి పోరాటానికైనా బహుజన్ సమాజ్ పార్టీ వెనుకాడబోదన్నారు. వారు చేసే న్యాయపోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

**న్యాయవాదుల రిలే నిరాహార దీక్షకు బిఎస్పీ మద్దతు :** 3 క్రిమినల్ నల్ల చట్టాలను సవరించాలని న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బి. ఎస్. పి. ఖమ్మం జిల్లా కమిటీ హాజరై సంపూర్ణ మద్దతు తెలియజేసింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ..సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులైన రంజన్ గగోయ్, చలమేశ్వర్ గార్లు గతంలో సుప్రీంకోర్టు ముందు ప్రెస్ మీట్ పెట్టి చెప్పిందే నిజమైందని, భారతదేశ రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ప్రజలే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అన్నారని ఈ రోజు అదే జరుగుతోందని, రాజ్యాంగాన్ని రద్దు చేయడమే లక్ష్యంగా అధికార బి.జె.పి. ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. భారత న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేసి, రాజ్యాంగ స్థానంలో మనుస్మృతిని ప్రవేశపెట్టడానికి బి.జె.పి ప్రభుత్వం కుట్ర చేసిందని అన్నారు. నూతన చట్టాల వల్ల సామాన్య ప్రజానీకానికి న్యాయం దక్కదన్నారు. ఈ చట్టాలు కేవలం అధికార పార్టీకి మాత్రమే ఉపయోగకరమైనవిగా ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని, పోలీసు వ్యవస్థను వాడుకొని అక్రమ కేసులు బనాయించడమే లక్ష్యంగా ఈ చట్టాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ప్రజలకు న్యాయం జరగడం కోసం న్యాయవాదులే నిరాహార దీక్షలకు దిగడం అభినందనీయం అన్నారు. భారత రాజ్యాంగాన్ని న్యాయవ్యవస్థలను కాపాడుకోవడం కోసం చేసే ఏ పోరాటాలకైనా బహుజన సమాజ్ పార్టీ మద్దతుగా నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, జిల్లా కార్యదర్శి బి. ఉపేందర్, మట్టే నాగేశ్వరరావు, పుల్లూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్సీ కవితకు మళ్లీ నిరాశ

(మొదటి పేజీ తరువాయి..)

జులై 18 వరకు రౌస్ అవెన్యూ కోర్ట్ పొడగించింది. నేటితో కవిత జ్యూడిషల్ కస్టడీ ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను రౌస్ అవెన్యూ కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. కాగా ఏప్రిల్ 11న ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె తీహార్ జైలులో ఉన్నారు. కాగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవి ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తీహార్ జైలులో ప్రశ్నించిన అనంతరం సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు కవిత అరెస్ట్‌ను అధికారికంగా సీబీఐ ప్రకటించి, కోర్టుకు కూడా సమాచారం ఇచ్చింది. దీంతో ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే కవిత మరోసారి అరెస్టయినట్టయింది. అటు ఈడీ.. ఇటు సీబీఐ అరెస్ట్ నేపథ్యంలో కవిత చాలా కాలంగా జైలులోనే ఉన్నారు. బెయిల్ కోసం ఆమె చాలా ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఆమె దాఖలు చేసిన పిటిషన్లు తిరస్కరణకు గురవుతున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను ట్రయల్ కోర్టు పొడిగించింది. ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు జులై 18 వరకు పొడిగించింది. సిబిఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ శుక్రవారంతో ముగిసింది. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను కోర్టులో హాజరుపరిచారు. మద్యం పాలసీ కేసులో కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. ఈ కేసులో కవితను సిబిఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసింది. అంతకుముందే, ఈడి ఆమెను అరెస్ట్ చేసింది. తీహార్ జైల్లో ఉన్న కవితను ప్రశ్నించిన సిబిఐ, ఆ తర్వాత అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈడితో పాటు సిబిఐ కేసులలో కవిత చాలాకాలంగా జైల్లో ఉన్నారు. ఆమె బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ కోర్టులో తిరస్కరణ ఎదురవుతోంది. కాగా కవితకు బెయిల్ దక్కకపోవడంపై బీఆర్ఎస్ వర్గాలు తీవ్ర నిరాశకు గరవుతున్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో క్రియాశీలక నాయకురాలైన కవిత జైలులో ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇక కీలక నేతల జంపింగ్‌లతో బీఆర్ఎస్ సతమతమవుతున్న విషయం తెలిసిందే. ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు ఇప్పటికే అధికార కాంగ్రెస్ గూటికి చేరారు. మరో ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం దాదాపు ఖాయమైనట్టు తెలుస్తోంది.

# శరవేగంగా విశ్వంభర షూటింగ్

## – మ్యూజిక్ సిట్టింగ్‌లో కూర్చున్న నటుడు చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ఠ దర్శకత్వంలో విశ్వంభర సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన మ్యూజిక్ సిట్టింగ్స్ జరుగుతున్నాయి. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఒకప్పుడు మ్యూజిక్ సిట్టింగ్స్‌ను చిత్ర యూనిట్ సభ్యులు అంతా కలిసి కూర్చుని నిర్వహించే వారు. కానీ ఇప్పుడు మాత్రం విదేశాల్లో, ఎక్కడో హాలీడే స్పాట్స్‌లో దర్శకుడు మరియు సంగీత దర్శకులు మాత్రమే పాల్గొంటున్నారు. ఆ పద్దతికి స్వస్థి చెప్పి మెగాస్టార్ ఇలా ప్లాన్ అంబానీల సంగీత్‌ని ఊపేయడానికి దిగాడు! దర్శకుడు, సంగీత దర్శకుడితో పాటు హీరో చిరంజీవి ఇతర సాంకేతిక వర్గం కూడా ఈ మ్యూజిక్ సిట్టింగ్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి పాత సినిమాలకు చెందిన కొన్ని పాటలను కీరవాణి తన టీంతో పాడటంతో పాటు సంగీత కచేరి నిర్వహించారు. సంగీత దర్శకుడు కీరవాణి సంగీత కచేరికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఆ రోజులను గుర్తు చేస్తూ చిరంజీవి ఈ వీడియోను షేర్ చేయడంతో పాటు కీరవాణికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశాడు. అందరు హీరోలు దర్శకులు ఇలాగే ప్లాన్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మరో వైపు సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర' సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సినిమా డబ్బింగ్ వర్క్ మొదలైనట్లు నిర్మాణసంస్థ ఓ అప్‌డేట్ షేర్ చేసింది. దీనికి సంబంధించిన పనులు ఈరోజు ప్రారంభమయ్యాయని పేర్కొంది. షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని తెలిపింది. ప్రేక్షకులంతా జనవరి 10న అద్భుతమైన అనుభూతిని పొందడానికి సిద్ధంగా ఉండాలని కోరింది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై దాదాపు రూ.200 కోట్ల భారీ బ్జడెట్‌తో 'విశ్వంభర' తీర్చిదిద్దుతున్నట్లు టాక్. చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాగా ఇది నిలిచిపోనుంది. అంతేకాదు, సోషియో ఫాంటసీ మూవీ కావడంతో వీఎఫ్‌ఎక్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో ఐదుగురు హీరోయిన్స్ ఉండనున్నట్లు ఎప్పటినుంచో టాక్ వినిపిస్తోంది.




# 'జీబ్రా'లో సత్య డిఫరెంట్ రోల్




టాలీవుడ్ నటుడు సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జీబ్రా' సినిమాకు ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన మోషన్ పోస్టర్ అందరిని ఆకట్టుకుంది. ఇదిలావుంటే సత్యదేవ్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి బర్త్ డే విషెస్ తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీలో సత్య సూర్య అనే పాత్రలో కనిపించబోతున్నాడు. యాక్షన్ క్రైమ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో సత్యదేవ్‌కు జోడీగా ప్రియా భవానీ శంకర్, నటిస్తుంది. పుష్పా సినిమాతో ఫేమస్ అయిన ధనంజయ (జాలిరెడ్డి) ఈ సినిమాలో కీలకపాత్ర పోషిస్తున్నాడు. కాగా ఈ చిత్రాన్ని ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, బాల సుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# మిడిల్ క్లాస్ మహిళగా నివేదా థామస్..




మలయాళ బ్యూటీ నివేదా థామస్ ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టి వైరల్ అయిన విషయం తెలిసిందే. 'కొంత కాలం గడిచింది.. కానీ.. చివరిగా!' అంటూ నర్మగ ర్భంగా పోస్ట్‌లో అక్షరాలను పొందుపరిచింది నివేద. ఇక ఈ పోస్ట్ చూసిన కొందరు నెటిజ న్లు నివేతా పెళ్లి చేసుకోబోతుంది అంటూ కామెంట్లు పెట్టగా.. మరికొందరు మూవీ అప్ డేట్ అయ్యింటుందని కామెంట్లు పెట్టారు. అయితే అందరు అనుకున్నట్లుగానే ఈ పోస్ట్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా పెట్టినట్లు క్లారిటీ ఇచ్చింది. నివేదా థామస్, యువ నటుడు విశ్వదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 35- చిన్న కథ కాదు ..ఈ సినిమాకు డెబ్యూ డైరెక్టర్ నందకిశోర్ దర్శక త్వం వహిస్తుండగా.. ప్రియదర్శి తదితరులు కీలక పాత్రలో నటించబోతున్నారు. ఈ చిత్రా న్ని సురేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రానా దగ్గుబాటి సమర్పిస్తుండగా.. సృజన్ యరబోలు సిద్దార్థ్ రాళ్లపల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఆగస్టు 15న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఇప్పటికే విడుదల తేదీని అనౌన్స్ చేసిన చిత్రబృందం తాజాగా ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ మూవీ ఫస్ట్ లుక్‌ను రానా దగ్గుబాటి సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్ చూస్తే.. నివేదా థామస్ ఇందులో మిడిల్ క్లాస్ మహిళగా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.

# 'వెట్రిమారన్'లో రుహానీ శర్మ..



రీసెంట్‌గా స్టార్ అనే తమిళ సినిమాతో హిట్ కొట్టిన కెవిన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'మాస్క్'. దిగ్గజ దర్శకుడు వెట్రిమారన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఆండ్రియా నెగెటివ్ రోల్‌లో కీలక పాత్ర పోషిస్తుండగా. హీరోయిన్‌గా రుహానీ శర్మ ను ఎంపిక చేశారు. ఈ చిత్రం ద్వారా విక్రమన్ అశోక్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ప్రస్తుతం తెలుగు, హిందీ చిత్రాల్లో బిజీగా ఉన్న రుహానీ శర్మ ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో ఓ పోస్టు చేసింది. నేను తమిళ పరిశ్రమలో అడుగు పెట్టడానికి ఇలాంటి మంచి చిత్రంలో అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొంది. తొలి చిత్రమే వెట్రీమారన్ వంటి దర్శకుడి చిత్రంలో చేయడం కలలా ఉందని తెలిపింది. ఈ సందర్భంగా షూటింగ్ స్పాట్ ఫొటోలను షేర్ చేసింది. రుహానీ శర్మ .. తెలుగునాట ఇప్పుడు ఎక్కువగా చేస్తున్న నటి ఈ ముద్దుగుమ్మనే. సుశాంత్ హీరోగా వచ్చిన చిలసౌ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ హిమాచల్ సుందరి ఆ తర్వాత హిట్, నూటొక్క జిల్లాల అందగాడు, హర్, డర్టీ హరి వంటి చిత్రాలతో పాటు సంక్రాంతికి విడుదలైన సైంధవ్, ఆపరేషన్ వాలంటైన్ చిత్రాలలోను నటించింది. గ్లామర్ విషయంలో ఎలాంటి మోహమాటం లేని ఈ అమ్మడు హీరోయిన్ గానే చేస్తా అని మడి కట్టుకోని కూర్చోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వెళ్తోన్న ఈ చిన్నది ప్రస్తుతం తెలుగులో బిజీ అర్టిస్ట్‌గా మారింది. ఆమె హీరోయిన్‌గా నటించిన శ్రీరంగనీతులు,మరో నాలుగైదు చిత్రాలు, వెబ్ సిరీస్‌లు లైన్‌లో పెట్టింది. ఇక తను చేసే పాత్రల్లో అవసరమైతే అంతకుమించి అనేలా అంగంగా ప్రదర్శనలు, ఇంటిమేట్ సన్నివేశాలలోనూ ఎలాంటి జంకు లేకుండా నటించడం ఈ అమ్మడి ప్రత్యేకత. ఇప్పటికే తన గ్లామర్ షోతో, బోల్డ్ యాక్టింగ్‌తో తనకంటూ సపరేటు అభిమాన వర్గాన్ని సంపాదించుకున్న రుహనీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది.

